చలికాలం

జిల్లా	కనిష్ఠం	గరిష్ఠం
కామారెడ్డి	18.0	30.0
రంగారెడ్డి	18.0	31.0
జగిత్యాల	18.0	32.0
కుమ్రుంభీం ఆసిఫాబాద్	18.0	33.0
ములుగు	18.0	33.0
మంచిర్యాల	18.9	33.7
వరంగల్ రూరల్	19.0	31.0
పెద్దపల్లి	19.0	31.0
జయశంకర్ భూపాలపల్లి	19.0	31.0
యాదాద్రి భువనగిరి	19.0	32.0
వరంగల్ అర్బన్	19.5	29.5
సంగారెడ్డి	19.8	31.2
కరీంనగర్	20.0	31.0
వికారాబాద్	20.0	32.0
నాగర్‌కర్నూల్	20.0	32.0
మహబూబాబాద్	20.0	32.0
భద్రాద్రి కొత్తగూడెం	20.0	32.0
జనగామ	20.1	30.0
ఆదిలాబాద్	20.2	33.3
హైదరాబాద్	20.9	31.8
మేడ్చల్	20.9	31.8
రాజన్న సిరిసిల్ల	21.0	30.0
నిర్మల్	21.0	30.0
మెదక్	21.0	31.0
సూర్యాపేట	21.0	31.0
ఖమ్మం	21.0	32.0
వనపర్తి	21.0	37.4
జోగుళాంబ గద్వాల	22.0	32.0
నిజామాబాద్	22.3	32.9
మహబూబ్‌నగర్	22.7	30.6
నారాయణపేట	22.7	30.6
నల్లగొండ	24.8	30.0
సిద్దిపేట	29.0	31.0

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాల్లో భాగంగా స్వామివారిని శనివారం జగన్మోహిని అవతారంలో అలంకరించారు. భక్తరామదాసు చేయించిన దివ్యాభరణాలను, భక్తులు సమర్పించిన ఆభరణాలను స్వామివారికి అలంకరించారు. సాయంత్రం 6 గంటలకు దర్బార్‌సేవ అనంతరం స్వామివారికి 108 లీటర్ల క్షీరం, 25 రకాల పండ్లను నైవేద్యంగా సమర్పించి, భక్తులకు ప్రసాదంగా అందజేశారు. - భద్రాచలం, నమస్తే తెలంగాణ

ఆర్డీవోను బెదిరించిన కానిస్టేబుల్ సస్పెన్షన్

కామారెడ్డి, నమస్తేతెలంగాణ: తన భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కామారెడ్డి ఆర్డీవో రాజేంద్రకుమార్‌ను ఫోన్‌లో బెదిరించిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను కామారెడ్డి ఎస్పీ శ్వేతారెడ్డి శనివారం సస్పెండ్ చేశారు. శ్రీనివాస్‌రెడ్డికి తన సొంత గ్రామమైన తాడ్వాయిలో సర్వే నంబర్ 191లో 9.20 ఎకరాల భూమి ఉంది. 'నా భూమికి పాస్‌బుక్ ఇవ్వు. లేకపోతే తాసిల్దార్ విజయారెడ్డికి పట్టిన గతే నీకూ పడుతుంది' అని మూడు రోజుల క్రితం కామారెడ్డి ఆర్డీవోను బెదిరించిన విషయం తెలిసిందే. శ్రీనివాస్‌రెడ్డిపై సెక్షన్ 506 కింద కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలకు వడ్డీ మాఫీ చేసినందుకు శనివారం వరంగల్ రూరల్ జిల్లా దామెర మండలంలోని ల్యాదెళ్ల గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. - దామెర

అన్ని రూట్లలో బస్సులు

- ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ఇబ్బందులు దూరం
- పల్లెలకు పెరిగిన వాహనాలు
- రోడ్డెక్కిన 6,466 సర్వీసులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ/నెట్‌వర్క్: కార్మికుల సమ్మె నేపథ్యంలో సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు తిరిగాయి. యాజమాన్యం చేపట్టిన ప్రత్యామ్నాయ చర్యలతో ప్రజారవాణా మెరుగుపడుతున్నది. శనివారం సాయంత్రం వరకు మొత్తం 6,466 బస్సులు నడిచినట్టు ఆర్టీసీ పేర్కొన్నది. ఇందులో 4,511 ఆర్టీసీ, 1,955 అద్దె బస్సులు ఉన్నాయని వివరించింది. సంస్థ జారీ చేసే బస్ పాసులను తప్పనిసరిగా అనుమతించే విషయంలో తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నది. దాదాపు అన్ని బస్సుల్లో టిమ్స్ ద్వారా టికెట్లు అందజేస్తున్నారు.

శనివారం జనగామ బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా..

ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా ఆర్టీసీ చర్యలు చేపడుతున్నది. ఈ మేరకు అవసరమున్న ప్రాంతాలకు ఎక్కువ బస్సులను నడిపిస్తున్నది. శనివారం వరంగల్ రీజియన్‌లోని 9 డిపోల్లో 708 బస్సులు నడిచాయి. కరీంనగర్ రీజియన్‌లోని పలు డిపోల నుంచి 676 బస్సులు ప్రయాణికులకు సేవలందించాయి. నల్లగొండ జిల్లాలో 290 బస్సులు, సూర్యాపేట డిపో నుంచి 100, కోదాడ నుంచి 75 బస్సులు నడిచాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట డిపో పరిధిలో 81 బస్సులు వివిధ రూట్లలో తిరిగాయి. ఖమ్మం జిల్లా పరిధిలో 283 బస్సులు తిరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 230 బస్సులు ప్రయాణికులకు సేవలందించాయి. నిజామాబాద్ రీజియన్ పరిధిలో 492 బస్సులు ప్రజలను వివిధ ప్రాంతాలకు చేరవేశాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 550 బస్సులు తిరిగాయి. వికారాబాద్ జిల్లా పరిధిలోని మూడు బస్ డిపోల నుంచి 197 బస్సులు వివిధ ప్రదేశాలకు ప్రయాణికులను చేరవేశాయి. నిర్మల్, భైంసా డిపోల పరిధిలో మొత్తం 287 సర్వీసులు నడిచాయి. మెదక్ రీజియన్ పరిధిలో 533 బస్సులు తిరిగాయి.

గుడి చెరువు సుందరీకరణకు రూ.6 కోట్లు

సీఎం కేసీఆర్‌కు వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు కృతజ్ఞతలు

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడలోని గుడి చెరువు సుందరీకరణకు రూ.6కోట్ల నిధులను మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో 29 ఎకరాలు సేకరించి, చెరువు పైభాగం నుంచి 150 ఫీట్లతో రింగు రోడ్డు నిర్మాణం, సేకరించిన భూమిలో మత్తడి పైభాగంలో బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టనున్నారు. గతంలో మిషన్ కాకతీయ పథకంలో భాగంగా రూ.61.35 కోట్లు మంజూరు కాగా, గుడి చెరువు మట్టి కట్టను 150 ఫీట్ల మేర వెడల్పు చేశారు. రెండువైపులా గైడ్‌వాల్స్ నిర్మాణం, తూము నిర్మాణాల్ని చేపట్టారు. ఆలయం ముందు ప్రదేశంలో 35 ఎకరాలను మట్టితో నింపి గుడి అభివృద్ధి కోసం అప్పగించారు. భవిష్యత్‌లో యాత్రికుల పుణ్యస్నానాల కోసం పుష్కర ఘాట్లు, చెరువు మధ్యలో శివుని విగ్రహం కోసం మరో రూ.8 కోట్లతో చేపట్టాల్సిన పనులకు రూపొందించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించారు.

ఆన్‌లైన్‌లోనే అఫిలియేషన్ ప్రక్రియ

- డిసెంబర్ నుంచే దరఖాస్తుల స్వీకరణ
- మార్చి 15 నాటికి ప్రైవేటు కాలేజీల అఫిలియేషన్లు పూర్తి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రైవేటు జూనియర్ కాలేజీల అఫిలియేషన్ (అనుబంధ గుర్తింపు) ప్రక్రియ నిబంధనలను కఠినతరం చేయబోతున్నారు. 15 మార్చి 2020నాటికి అఫిలియేషన్ ప్రక్రియ ముగించి, గుర్తింపు పొందిన కాలేజీల జాబితా అందరికీ తెలిసేలా ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయ వెబ్‌సైట్, నోటీసు బోర్డులో కూడా జాబితాలను ప్రదర్శించనున్నారు. రాష్ట్రంలోని దాదాపు 1,600 ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఏటా 1,257 కాలేజీలకే అనుబంధ గుర్తింపు దక్కుతున్నది. మిగిలిన కాలేజీలు ప్రమాణాలు పాటించకపోవడంతో ఇంటర్‌బోర్డు గుర్తింపు ఇవ్వడం లేదు. కాగా ఆయా కాలేజీల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని పరీక్షలకు హాజరుకావడానికి ఇంటర్‌బోర్డు అనుమతిస్తున్నది. ఇది కొన్నేండ్లుగా కొనసాగుతున్నది. మరోవైపు ప్రైవేటు ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, బీఎడ్ కాలేజీలకు షెడ్యూల్ ప్రకారం ఆయా యూనివర్సిటీలు అనుబంధ ప్రక్రియను ముగిస్తున్నాయి. గడువు తర్వాత గుర్తింపు ప్రక్రియ కొనసాగించడంలేదు. పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నది. ఇంటర్‌బోర్డు కూడా ఇదేతరహాలో గుర్తింపు ఇవ్వడంపై కసరత్తు చేస్తున్నది. నూతన మార్గదర్శకాలను రూపొందించి నెలరోజుల్లో నోటిఫికేషన్‌ను విడుదలచేసి దరఖాస్తులు స్వీకరిస్తామని ఇంటర్‌బోర్డు సెక్రటరీ సయ్యద్ ఒమర్ జలీల్ తెలిపారు. అఫిలియేషన్ ప్రక్రియ మాన్యువల్‌గా నిర్వహించబోమని, ఆన్‌లైన్‌లోనే పూర్తి చేస్తామని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు తప్పకుండా పాటించాల్సిందేనని స్పష్టంచేశారు.

త్వరలో లెక్చరర్ల హేతుబద్ధీకరణ!

ఇంటర్ విద్యాశాఖ చర్యలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ల హేతుబద్ధీకరణకు ఇంటర్మీడియట్ విద్యాశాఖ చర్యలు చేపట్టింది. త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తిచేయాలని భావిస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో 404 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో రెండు లక్షలకుపైగా ప్రవేశాలు నమోదయ్యాయి. కొన్ని కాలేజీల్లోని విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో లెక్చరర్లు కొనసాగుతున్నారు. మరికొన్ని కళాశాలల్లోని విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండగా, లెక్చరర్ల సంఖ్య తక్కువగా ఉన్నది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా లెక్చరర్లను హేతుబద్ధీకరించాలని ఇంటర్ విద్యాశాఖ నిర్ణయించిందని, ఇప్పటికే రాష్ట్రంలోని 50 ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో దాదాపు 39 మంది లెక్చరర్లను సర్దుబాటు చేశామని ఇంటర్ ఇంటర్‌బోర్డు సెక్రటరీ సయ్యద్ ఒమర్ జలీల్ తెలిపారు. వార్షిక పరీక్షలు దగ్గరపడుతుండటంతో.. అవి పూర్తయ్యాక హేతుబద్ధీకరణ ప్రక్రియను చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ వద్ద గత ఆగస్టులో ఆటో-లారీ ఢీకొన్న ఘటనలో 13 మంది కూలీలు దుర్మరణం చెందగా వారి కుటుంబాలకు ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ శనివారం పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం కొత్తపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీట్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డితో కలిసి రూ.96 లక్షల విలువైన చెక్కులను వారికి అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.7 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున అందజేశారు. - మిడ్జిల్

నిలకడగా వరద

నిండుకుండల్లా ప్రాజెక్టులు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్: కృష్ణా బేసిన్‌లో వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతున్నది. ఎగువ ప్రాంతాల నుంచి జలాలు వచ్చి చేరుతుండగా ప్రాజెక్టులన్నీ పూర్తిస్థాయి నీటిమట్టాలతో నిండుకుండలను తలపిస్తున్నాయి. శనివారం జూరాలకు 80 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, 77వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. జూరాల నుంచి శ్రీశైలానికి 78 వేల ప్రవాహం కొనసాగుతున్నది. ప్రస్తుతం ప్రాజెక్టులో 883 అడుగుల వద్ద 204 టీఎంసీల నీరున్నది. నాగార్జున సాగర్‌కు 49,681 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంకు వరద నిలకడగా కొనసాగుతున్నది. 11,163 క్యూసెక్కు ఇన్‌ఫ్లో ఉండగా, అవుట్‌ఫ్లో 10,743 క్యూసెక్కులుగా నమోదైంది. ఎస్సారెస్పీకి 14,820 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, వరదకాల్వ, కాకతీయ కాల్వ ద్వారా నీటిని వదులుతున్నారు. లక్ష్మీ బరాజ్ వద్ద వరద తగ్గుముఖం పట్టింది.

హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి ఎర్రబెల్లి. చిత్రంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్

ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. మండలాలను కలిపే రోడ్లను రెండు వరుసలుగా మారుస్తున్నాని తెలిపారు. ఈ మేరకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా రోడ్డు పనులు, కొత్త రోడ్ల ప్రతిపాదనలపై పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ చెన్నూర్ నియోజక వర్గం పరిధిలోని రోడ్లకు సంబంధించిన పలు ప్రతిపాదనలను మంత్రికి సమర్పించారు. ఈ ప్రతిపాదనలపై మంత్రి సానుకూలంగా స్పందించారని బాల్క సుమన్ తెలిపారు.

భూరికార్డుల తారుమారులో

తాసిల్దార్‌పై కేసు

వీఆర్వోతోపాటు మరో ఇద్దరిపైనా..

తూప్రాన్ రూరల్: భూరికార్డులు తారుమారు చేసిన ఘటనలో తాసిల్దార్, వీఆర్వోతోపాటు మరో ఇద్దరిపై మెదక్ జిల్లా తూప్రాన్ పోలీసు స్టేషన్‌లో శనివారం రాత్రి కేసు నమోదైంది. తూప్రాన్ ఎస్సై-2 ఎల్లాగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి మండలం అందుగులపల్లికి చెందిన రైతు బోయిని భూదమ్మ గ్రామ శివారులోని 1.23 ఎకరాల వ్యవసాయ భూమిని హైదరాబాద్ నగర శివారులోని బొరంపేటకు చెందిన దుగ్గారి పాపయ్యకు 2011లో విక్రయించింది. పాపయ్య తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొని 2014లో వెల్దుర్తి తాసిల్ కార్యాలయంలో మ్యుటేషన్ అమలు చేసుకోగా, పాస్ బుక్‌లు వచ్చాయి. భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో భూదమ్మ కుమారుడు పెంటయ్య తనతల్లి పేరిట పాత పాస్‌బుక్‌లు చూపించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించాడు. పడావుగా ఉన్న భూమిని హైదరాబాద్ శివారులోని దుండిగల్‌కు చెందిన నర్సింగ్‌రావుకు 2018లో భూదమ్మ మరోసారి విక్రయించింది. తనకు రైతుబంధు పథకం డబ్బులు రావడం లేదని నర్సింగ్‌రావు వెల్దుర్తి తాసిల్ కార్యాలయంలో దరఖాస్తు చేయగా అసలు విషయం తెలిసింది. కొనుగోలు చేసిన భూమి సరైంది కాదని, తన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయించుకున్నాడు. దీంతో భూదమ్మ అదే భూమిని మరోసారి నల్లగొండ జిల్లా జలాల్‌పూర్‌కు చెందిన సురేశ్‌కు విక్రయించింది. మొదట కొనుగోలు చేసిన పాపయ్యకు విషయం తెలియడంతో వెల్దుర్తి పోలీసుస్టేషన్‌లో గత జూలైలో ఫిర్యాదు చేశాడు. తూప్రాన్ డీఎస్పీ కిరణ్‌కుమార్, సీఐ స్వామిగౌడ్ ఆదేశాలతో తూప్రాన్ ఎస్సై-2 ఎల్లాగౌడ్ విచారణ చేపట్టారు. భూరికార్డులను తారుమారు చేయడంతోపాటు మోసం చేసినందుకు గాను భూదమ్మ, ఆమె కుమారుడు పెంటయ్య, అందుగులపల్లి వీఆర్వో ఆంజనేయులు, అప్పటి తాసిల్దార్ రాజేశ్వర్‌రావుపై కేసు నమోదు చేశామని ఎస్సై ఎల్లాగౌడ్ తెలిపారు. ఈ కేసులో నిందితులైన భూదమ్మ కుమారుడు పెంటయ్య, వీఆర్వో ఆంజనేయులును శనివారం అరెస్టు చేసి మెదక్ కోర్టులో హాజరు పరిచామన్నారు. నిందితుడైన తాసిల్దార్ రాజేశ్వర్‌రావు ప్రస్తుతం చిన్నశంకరంపేటలో విధులు నిర్వహిస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ధర్మగంట

పోలీసుల అదుపులో వెల్దుర్తి మండలం అందుగులపల్లి వీఆర్వో ఆంజనేయులు, పెంటయ్య

టీజీవోపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం

- అది టీజీవో విడుదలచేసిన అధికారిక ప్రకటన కాదు
- సోషల్‌మీడియాలో దుష్ప్రచారంపై ఫిర్యాదు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: టీజీవోపై కొంతమంది ఉద్దేశపూర్వకంగా సోషల్‌మీడియాలో దుష్ప్రచారంచేస్తున్నారని ఆ సంఘం నేతలు తీవ్రంగా ఖండించారు. సహోద్యోగి దారుణహత్య నేపథ్యంలో అధికారులు, ఉద్యోగులు పరామర్శ కార్యక్రమంలో ఉన్నారని, అయితే తెలంగాణ గెజిటెడ్ అధికారులు విడుదలచేసిన ఓ లేఖపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. లేఖను సోషల్‌మీడియాలో వైరల్‌చేస్తూ బాధకలిగించేలా వ్యవహరిస్తున్నారంటూ సైబర్ క్రైం పోలీసులకు శనివారం ఫిర్యాదుచేశారు. అనంతరం గెజిటెడ్ భవన్‌లో టీజీవో ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ మాట్లాడుతూ.. అబ్దుల్లాపూర్‌మెట్ తాసిల్దార్ విజయారెడ్డి సజీవ దహనం విషయం తెలియగానే వెంటనే ఉస్మానియా దవాఖానకు వెళ్లామని, తాసిల్దార్ కుటుంబసభ్యులను ఓదార్చామన్నారు. దాడిని ఖండించే ఉద్దేశంతో టీజీవో తరపున ఒక ప్రకటన విడుదల చేశామని, అయితే ప్రాథమికంగా ఒక ప్రకటన తయారుచేసి, దాన్ని సవరించే క్రమంలో తప్పులు ఉన్న ప్రకటన బయటకు వచ్చిందని, కానీ సవరించిన తర్వాత టీజీవో అధికారిక ప్రకటన విడుదలచేసిందన్నారు. ప్రాథమికంగా ఉన్న ప్రకటన అనివార్యంగా తెలియక పోస్టుచేశారని, కొంతమంది సోషల్‌మీడియాలో ఈ పోస్టును ఆసరాగా చేసుకొని వదంతులు సృష్టిస్తూ టీజీవోపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఉన్నత చదువులు చదివిన గెజిటెడ్ అధికారులను ఈ విధంగా కించపర్చడం మంచి పరిణామం కాదని సూచించారు. ఇప్పటికైనా ఇలాంటి ప్రచారాలు మానుకోవాలని కోరారు. దీనిపై సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదుచేశామని చెప్పారు.

వీఐటీ-2020 పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ).. 2020 ఏడాదికి ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలచేశారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనేందుకు ఫిబ్రవరి 29 వరకు గడువు విధించామని వీఐటీ వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాథన్ తెలిపారు. ఈ మేరకు శనివారం బ్రోచర్‌ను విడుదలచేశారు. పూర్తి వివరాల కోసం www. vit.ac.in వెబ్‌సైట్‌ను చూడాలని కోరారు.

13 నుంచి వారణాసిలో అతిరుద్రయాగం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఈ నెల 13 నుంచి 24 వరకు వారణాసిలోని కాశీవిశ్వనాథ మందిరంలో మైసూర్ అవధూత దత్తపీఠం ఆధ్వర్యంలో అతి రుద్రయాగం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గణపతి సచ్చిదానందస్వామి నేతృత్వంలో 13న ప్రారంభమయ్యే యాగం 12 రోజులపాటు జరుగుతుందని చెప్పారు.

విధుల్లో చేరిన టెక్నికల్ మిలిటరీ సిబ్బంది

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: టెక్నికల్ ఎంట్రీస్కీం (టీఈఎస్) కోర్సును విజయవంతంగా పూర్తిచేసిన 28 మంది యువమిలిటరీ అధికారులు శనివారం విధుల్లో చేరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన పాసింగ్‌ఔట్ పరేడ్‌కు మేజర్ జనరల్ టీఎస్ఏ నారాయణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ కనబర్చిన అధికారులకు బహుమతులు అందజేశారు. టెక్నికల్ విభాగంలో పనిచేయబోతున్న అధికారులను అభినందించారు.

tanla

TANLA SOLUTIONS LIMITED

CIN: L72200TG1995PLC021262

Regd. Office: Tanla Technology Centre, Hitech City Road, Madhapur, Hyderabad – 500 081.

Tel: 040-40099999; Fax: 040-23122999

Website: www.tanla.com E-mail: Investorhelp@tanla.com

Extract Of Statement Of Consolidated Un-audited Financial Results For The Quarter & Six Months Ended September 30, 2019

(₹ In lakhs except earnings per share)

Particulars	Quarter ended			Six months ended		Year ended
	30-09-2019 Un-audited	30-06-2019 Un-audited	30-09-2018 Un-audited	30-09-2019 Un-audited	30-09-2018 Un-audited	31-03-2019 Audited
Total income from operations (net)	48,888.26	39,927.77	22,064.27	88,816.03	40,827.20	101,457.58
Net Profit for the period before tax	-3,873.09	-11,931.82	516.75	-15,804.92	1,324.73	3,347.42
Net Profit for the period after tax	-4,701.43	-7,570.45	843.51	-12,271.87	1,011.51	2,982.12
Total Comprehensive income	-4,362.83	-7,278.01	899.63	-11,640.84	1,070.66	3,101.69
Equity Share Capital (Face value of ₹ 1/- each)	1,437.65	1,403.87	1,124.22	1,437.65	1,124.22	1,156.27
Total reserves	-	-	-	-	-	72,143.77
Earnings Per Share (of ₹ 1/- each) not annualised						
Basic :	-3.27	-5.39	0.75	-8.54	0.90	2.58
Diluted :	-3.27	-5.39	0.75	-8.54	0.90	2.58

Notes:

1. The above Un-audited financial results for the quarter and six months ended September 30, 2019 have been subject to a limited review by the Statutory Auditors, reviewed by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on November 09, 2019. The statutory auditors have expressed an unmodified opinion on these results.
2. The above is an extract of the detailed format of financial results for the quarter and six months ended September 30, 2019 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 as amended from time to time. The full format of financial results for the quarter and six months ended September 30, 2019 are available on the Company's website (www.tanla.com) and on the websites of BSE (www.bseindia.com) and NSE (www.nseindia.com)
3. Key standalone information is given below :

(₹ In lakhs)

Particulars	Quarter Ended		
	30-Sep-19 Un-audited	30-Jun-19 Un-audited	30-Sep-18 Un-audited
Revenue from operations & other income	27,881.87	27,589.46	17,547.89
Net Profit / (Loss) before tax	(3,955.96)	(12,571.68)	105.31
Net Profit / (Loss) after tax	(4,438.78)	(8,447.44)	472.16

4. Previous period / year figures have been re-grouped/re-arranged wherever necessary

Hyderabad.
Nov 09, 2019

For Tanla Solutions Limited
Sd/-
D. Uday Kumar Reddy
Chairman & Managing Director
DIN: 00003382